నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
21 మే 2025
పేజీలు 8

**నీరజ్ చోప్రా**
భారత ప్రాదేశిక సైన్యం లెఫ్టినెంట్ కల్నల్ హోదాను నీరజ్ చోప్రాకు ప్రకటించారు. 2020, 24 ఒలింపిక్స్ పోటీల్లో వరుసగా పతకాలను చోప్రా గెలుచుకున్నాడు. వ్యక్తిగత విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకున్న రెండో భారతీయుడు ఆయన.
**షమీమ్ అక్తర్:** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (టీజీహెచ్ఆర్‌సీ) ఛైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్ ఏప్రిల్ 17న బాధ్యతలు స్వీకరించారు.

# మానవాభివృద్ధి సూచికలో భారతదేశ ర్యాంక్ ఎంత?

**గతవారం తరువాయి..**

**ఇతర పథకాలు**

**ఇందిరా మహిళాశక్తి మిషన్– 2025**
- దీన్ని 2024, మార్చి 12న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- ఈ పథకం ద్వారా స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీలు) ద్వారా మహిళా సాధికారత కల్పించే లక్ష్యంతో ప్రారంభించారు.
- ఈ మిషన్ కింద 30,000 మంది శిక్షణ పొందిన ఎస్‌హెచ్‌జీ మహిళలకు 35 లక్షల పాఠశాల యూనిఫాంలు కుట్టే పనిని అప్పగించడం ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలు రూ. 30 కోట్లు సంపాదిస్తారు.
- అదనంగా ఈ మహిళలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో కీలక పాత్ర పోషించారు.
- ఎస్‌హెచ్‌జీ మహిళలు సౌర విద్యుత్ ప్లాంట్లు, టీజీఎస్ఆర్‌టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల్లోకి తమ ఆర్థిక వెంచర్లను విస్తరించారు.
- 2024–25లో ఎస్‌హెచ్‌జీ మహిళలకు రూ. 20,000 కోట్ల బ్యాంకు రుణాల లక్ష్యంగా ఉండగా, ఆర్థిక సంవత్సరంలో ఇంకా ఒక నెల మిగిలి ఉండగానే రూ. 21,623 కోట్ల రుణాలను సాధించింది.
- రూ. 2 లక్షల రుణ బీమా, రూ. 10 లక్షల ప్రమాదవశాత్తు మరణ బీమాను ప్రవేశ పెట్టింది.

**కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్**
- ఈ పథకంలో 18 ఏళ్లు పైబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీలు వారి వివాహ సమయంలో ప్రభుత్వం రూ. 1,00,116 ఒకేసారి మంజూరు చేస్తుంది. ఈ సహాయానికి అర్హత పొందేందుకు వార్షికాదాయం పరిమితి రూ. 2 లక్షలు.
- దివ్యాంగులకు ఈ పథకం కింద అందించే ఆర్థిక సహాయం రూ. 1,25,145.
- 2024–25లో 2025, ఫిబ్రవరి నాటికి ఈ పథకంలో ఆర్థిక సాయం రూ. 187.18 కోట్లు 18,689 మంది ఎస్సీలకు, రూ. 130.15 కోట్లు 12,997 మంది ఎస్టీలకు, రూ. 614.24 కోట్లు 61,332 మంది బీసీలకు, రూ. 309.86 కోట్లు 30,943 మంది మైనారిటీలకు అందించారు.

**భూ భారతి**
- తెలంగాణ సామాన్యుల భూ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024, ఆర్‌వోఆర్ భూ భారతి బిల్లును 2024, డిసెంబర్ 18న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టారు. (ఆర్‌వోఆర్ రికార్డ్ ఆఫ్ రైట్స్).
- ధరణి స్థానంలో రూపొందించిన కొత్త భూ భారతి పోర్టల్‌ను 2025, ఏప్రిల్ 14న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- 2025, జనవరి 'రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ యాక్ట్ (ఆర్‌వోఆర్)– 2025 భూ భారతి చట్టం రూపం దాల్చింది.
- రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే నిర్వహిస్తారు. మ్యాప్ కూడా సమర్పించాల్సి ఉంటుంది. ఫలితంగా హద్దు విషయంలో ఎలాంటి వివాదాలు రాకుండా ఉంటాయి.
- భూమి హక్కుల రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వం భూదాన్, అసైన్డ్, దేవాలయ, వక్ఫ్ భూములను ఎవరైనా పొందితే వాటిని రద్దు చేయాలంటూ రాష్ట్ర భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు ఎవరైనా దరఖాస్తు చేయవచ్చని భూ భారతి చట్టంలోని 16వ సెక్షన్, 15వ నిబంధన స్పష్టం చేస్తుంది.
- కొత్త భూ భారతి చట్టంలో గ్రామ రెవెన్యూ రికార్డుల పేరుతో సెక్షన్ 13, నిబంధన 12ను చేర్చారు. దీని ప్రకారం గ్రామ పహాణీ, ప్రభుత్వ భూములు, నీటి వనరుల భూముల రికార్డులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తారు. మ్యుటేషన్ జరిగిన ప్రతిసారీ గ్రామ భూ లెక్కల్లో మార్పులు జరుగుతాయి.
- భూ భారతి చట్టంలోని సెక్షన్ 15(8), నిబంధన 16 ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఉచిత న్యాయ సహాయం, సలహాలను న్యాయ సేవా సంస్థ, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా అందించాలి. భూమి చట్టాల్లో ఇలాంటి నిబంధన చేర్చడం దేశంలో ఇదే మొదటిసారి.
- కొత్త చట్టం సెక్షన్ 15, నిబంధన 14 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. భూ హక్కుల రికార్డుల్లో ఏదైనా ఇబ్బందులు ఉంటే ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. ధరణి వ్యవస్థలో అప్పీల్ వ్యవస్థకు చోటు కల్పించలేదు.
- ప్రతి కమతానికి భూ, ఆధార్ కార్డులను అందజేస్తారు. ఈ చట్టం ప్రకారం గ్రామ కంఠం, అబాదీలపై కూడా హక్కులను కల్పించారు.
- భూ భారతి హక్కుల రికార్డుల్లో నమోదైన తర్వాత భూమి యజమాని రూ. 300 రుసుం చెల్లించి దరఖాస్తు చేస్తే పట్టాదారు పాసుపుస్తకం జారీ చేస్తారు.

**భూ భారతి పైలట్ మండలాలు**
- భూ భారతి చట్టం అమలు చేసే పైలట్ మండలాలుగా నాలుగింటిని ప్రభుత్వం ప్రకటించింది. అవి..

1) నారాయణ పేట జిల్లా– మద్దూర్
2) ఖమ్మం జిల్లా– నేలకొండపల్లి
3) ములుగు జిల్లా– వెంకటాపూర్
4) కామారెడ్డి జిల్లా– లింగంపేట

- మే మొదటి వారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూ భారతి చట్టాన్ని పటిష్ట పరుస్తారు. దీన్ని పూర్తి స్థాయిలో 2025, జూన్ 2 నుంచి అమలు చేస్తారు.



**ఇందిర సౌర గిరి జల వికాసం**
- ఈ పథకాన్ని 2025, మే 19న నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- రాష్ట్రంలో గిరిజనుల పోడు భూములను వ్యవసాయయోగ్యంగా తీర్చిదిద్ది మెరుగైన ఉత్పాదకత సాధించేలా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుంది.
- 2,30,735 మంది గిరిజన రైతులకు 6.69 లక్షల ఎకరాలకు భూ యాజమాన్యపు హక్కులను కల్పించడం.
- ఈ భూములకు ప్రభుత్వం రూ. 12,600 కోట్లతో రాబోయే 5 సంవత్సరాల్లో సౌర విద్యుత్‌తో సాగునీటి సౌకర్యం కల్పిస్తుంది.
- 100 శాతం సబ్సిడీతో ఈ భూములను సాగుకు యోగ్యంగా మార్చడమే లక్ష్యం.
- బిందు సేద్యానికి (డ్రిప్ ఇరిగేషన్), ఉద్యాన వన పంటలకు ప్రోత్సాహం.

**ఉచిత సన్న బియ్యం పథకం**
- 2025, మార్చి 30న సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో సీఎం ప్రారంభించారు.
- ఆహార భద్రతా కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తారు. 2025, జనవరి నాటికి రాష్ట్రంలో 91.19 లక్షల రేషన్ కార్డులున్నాయి. వాటిలో నమోదైన లబ్ధిదారుల సంఖ్య దాదాపు 2.82 కోట్లు.
- ప్రస్తుతం పరిశీలనలో ఉన్న దరఖాస్తులు కొలిక్కి వస్తే మొత్తం కార్డుల సంఖ్య, లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.
- ప్రతి నెలా 1.80 లక్షల టన్నుల వరకు బియ్యం అవసరమవుతాయి. సన్నబియ్యం పంపిణీలో ఏటా అదనంగా రూ. 2858 కోట్ల భారం పడుతుందని ప్రభుత్వం తెలిపింది.

**సమగ్ర కుటుంబ సర్వే**
- తెలంగాణ ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులాల తదితర వివరాలు సేకరించేందుకు 2024, నవంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు సమగ్ర ఇంటింటి సర్వేను ప్రభుత్వం చేపట్టింది.
- సర్వే ప్రశ్నావళిలో 75 ప్రశ్నలుండగా ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 ఉప ప్రశ్నలు ఉన్నాయి.
- ఈ సర్వేను సులభతరం చేసేందుకు 175 ఇళ్లను ఒక బ్లాకుగా విభజించి ఎన్యుమరేటర్లకు కేటాయించారు.
- సర్వే ప్రశ్నావళి 2 భాగాలుగా ఉంటుంది. మొదటి భాగంలో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాల ప్రశ్నలు ఉన్నాయి.
- రెండో భాగంలో కుటుంబ వివరాలు అంటే ఆస్తులు, అప్పులు ఇంటి సంబంధిత ప్రశ్నలు ఉన్నాయి.
- 2025, ఫిబ్రవరి 2న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ నివేదిక ప్రధాన అంశాలు.
- మొత్తం జనాభా– 3.70 కోట్లు (జనాభాలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారు)
- మొత్తం కుటుంబాల సంఖ్య– 1,12,15,134
- పురుషులు– 1,79,21,183 (50.51 శాతం)
- మహిళలు– 1,75,42,529 (49.45 శాతం)
- థర్డ్ జెండర్– 13,774 (0.04 శాతం)
- బీసీ జనాభా– 46.25 శాతం
- ఎస్సీ జనాభా– 17.43 శాతం
- ఎస్టీ జనాభా– 10.45 శాతం
- ఓసీ జనాభా– 13.31 శాతం
- ముస్లిం బీసీ– 10.08 శాతం
- ముస్లిం ఓసీ– 2.48 శాతం
- మొత్తం బీసీ జనాభా– 56.33 శాతం
- మొత్తం ఓసీ జనాభా– 15.79 శాతం

**చపాటా మిర్చి**
- 2025, ఏప్రిల్ నెలలో చపాటా మిర్చికి జీఐ ట్యాగ్ (జాగ్రఫికల్ ఇండికేషన్– భౌగోళిక గుర్తింపు) లభించింది. తెలంగాణ రాష్ట్రంలో జీఐ ట్యాగ్ అందుకున్న 18వ ఉత్పత్తి. జీఐ ట్యాగ్ పొందిన తొలి ఉద్యాన పంట.
- ఈ మిర్చిని వరంగల్, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో ప్రత్యేకంగా సాగు చేస్తున్నారు.
- స్థానికులు ఈ మిర్చిని 'టమాట మిరపకాయలు' అని పిలుస్తారు.



**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ**
- వివిధ పరిశ్రమల అవసరాలకు అనుకూలంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణను అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలనే సమున్నత లక్ష్యంతో ఏర్పాటు చేశారు.
- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట సమీపంలోని బేగరి కంచెలో 57 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు.
- 2024, ఆగస్టు 1న సీఎం శంకుస్థాపన చేశారు.
- దీన్ని ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యాల పద్ధతిలో నిర్మిస్తున్నారు.
- ఈ యూనివర్సిటీలో వివిధ పరిశ్రమలకు అవసరమైన 17 రకాల నైపుణ్యాలను అందిస్తున్నారు.
- 17 రంగాల్లో ఏటా 20,000 మందికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారు.
- తెలంగాణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన ఐటీ, తయారీ రంగం, డిజిటల్ సర్వీసెస్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో విద్యా కార్యక్రమాలను అనుసంధానం చేయడంలో హైదరాబాద్ 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ)' కీలక పాత్ర పోషిస్తుంది.
- ఈ యూనివర్సిటీ చాన్స్‌లర్– సీఎం
- వైస్ చాన్స్‌లర్– వీఎల్‌వీఎస్ఎస్ సుబ్బారావు
- ఛైర్మన్– ఆనంద్ మహీంద్ర (మహీంద్ర గ్రూప్ ఛైర్మన్)
- కో ఛైర్మన్– శ్రీనివాస సీ రాజు

**టీ సేఫ్**
- మహిళలు, చిన్నారుల భద్రత కోసం తెలంగాణ మహిళా భద్రతా విభాగం టీ సేఫ్ (ట్రావెల్ సేఫ్) యాప్‌ను సీఎం 2024, మార్చి 12న ఆవిష్కరించారు.
- టీ సేఫ్ దేశంలో మొట్టమొదటి రైడ్ మానిటరింగ్ సర్వీస్.
- 100 లేదా 112 నంబర్‌కు ఫోన్ చేసిన అనంతరం ఐవీఆర్ ఆప్షన్ ద్వారా 8 నంబర్‌ను ఎంపిక చేసుకొని టీ సేఫ్ సేవలను పొందవచ్చు.

**పోటీ పరీక్షల ప్రత్యేకం ఎకానమీ**

**మానవాభివృద్ధి సూచిక**
- దీని రూపకర్త– మహబూబ్ ఉల్ హక్
- కింది మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

**అంశం – ఆధారం**
1) ఆరోగ్యం– దీర్ఘకాల ఆరోగ్యవంతమైన ఆయుర్దాయం. 72 సంవత్సరాలు (2023లో భారత్ స్కోర్)
2) విద్య– మీన్ ఇయర్ ఆఫ్ స్కూలింగ్– 13 సంవత్సరాలు (2023లో భారత్ స్కోర్), ఎక్స్‌పెక్టెడ్ ఇయర్ ఆఫ్ స్కూలింగ్ 9 సంవత్సరాలు (2023లో భారత్ స్కోర్)
3) మెరుగైన జీవన ప్రమాణం– తలసరి ఆదాయం. 9046 డాలర్లు (2023లో భారత్ స్కోర్)

- మీన్ ఇయర్ ఆఫ్ స్కూలింగ్– పాఠశాల విద్య సగటు సంవత్సరాలు.
- ఎక్స్‌పెక్టెడ్ ఇయర్ ఆఫ్ స్కూలింగ్– పాఠశాల విద్య ఆశించిన సంవత్సరాలు
- హెచ్‌డీఐ విలువ 0.800, అంతకంటే ఎక్కువ ఉంటే (వెరీ హై హ్యూమన్ డెవలప్‌మెంట్) అతి ఎక్కువ మానవాభివృద్ధి.
- 0.700–0.799 మధ్య ఉంటే ఎక్కువ మానవాభివృద్ధి (హై హ్యూమన్ డెవలప్‌మెంట్)
- 0.550–0.699 మధ్య ఉంటే మధ్యస్థ మానవాభివృద్ధి (మీడియం హ్యూమన్ డెవలప్‌మెంట్)
- 0.550 కంటే తక్కువగా ఉంటే తక్కువ మానవాభివృద్ధి (లో హ్యూమన్ డెవలప్‌మెంట్).
- తాజా నివేదికలోని టాప్–5 దేశాలు, హెచ్‌డీఐ విలువ

1) ఐస్‌లాండ్– 0.972
2) నార్వే– 0.970
2) స్విట్జర్లాండ్– 0.970
4) డెన్మార్క్– 0.962
5) జర్మనీ– 0.959
6) స్వీడన్– 0.959

- భారతదేశం ర్యాంక్– 130 (0.685)
- చైనా 78వ ర్యాంక్ (0.797), శ్రీలంక 89వ ర్యాంక్ (0.776), భూటాన్ 125వ ర్యాంక్ (0.698), బంగ్లాదేశ్ 130వ ర్యాంక్ (0.685), నేపాల్ 145వ ర్యాంక్ (0.622), మయన్మార్ 150వ ర్యాంక్ (0.609), పాకిస్థాన్ 168వ ర్యాంక్ (0.544)
- దక్షిణ సూడాన్ 193 (0.388), సోమాలియా 192 (0.404), సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ 191 (0.414), చాడ్ 190 (0.416), నైగర్, మాలి 188 (0.419)
- భారతదేశ హెచ్‌డీఐ 2025 నివేదిక ప్రకారం (2023 డేటా)

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకానమీ ఫ్యాకల్టీ
హైదరాబాద్
9866709280

